# SAVE SOIL

Launched by Sadhguru to solve the soil crisis by bringing together people from all over the world to fight for soil health. The global movement "Save Soil”. Attempts to rally the support of leaders of different countries to formulate national policies to increase the organic matter in the cultivated soil "Save Soil".

"Save Soil" volunteers Devendra, Mohan and ChandishwariAdvaryam conducted an awareness program at **Usharama Engineering College** in Gannavaram to create awareness on how to protect our mother's equal soil. The event was attended by 600 students and faculty from various disciplines and was a success.

Sadhguru, the founder of the Isha Foundation, called for the protection of the soil. He is currently traveling 30,000 km on a 100-day lone motorcycle journey from the UK to India, meeting citizens, leaders and professionals to convey this message to all. If it reaches 350 core people - that is, 60% of those who have the right to vote in the world - it will be possible to mobilize the support of leaders of all nations to formulate national policies to ensure that the soil contains at least 3-6% organic matter. The alarm bells are ringing that our soil is going extinct. According to a United Nations report, 90% of the earth's soil could be depleted by 2050 if we do not take appropriate action now. The UN Food and Agriculture Organization estimates that we only have enough soil left for 60 years. It also reported that 52% of the world’s agricultural land has already been depleted. The World Economic Forum estimates that food production will decline by 40% in 20 years if soil erosion is not curbed. In India alone, 62% of soils contain less than 0.5% organic matter. The world movement is most crucial to protect the soil in such a situation.




# మట్టి రక్షణకు ఉద్యమించండి

ప్రపంచంలో రోజురోజుకు మట్టిలో నశించిపోతున్న ఖనిజ లవణాలను కాపాడుకొనేందుకు 'మట్టి రక్షణ'పై ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని వాలంటీర్లు దేవేంద్ర, మోహన్, చండీశ్వరీ అన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సేవ్ సాయిల్ పేరిట విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టిని కాపాడుకోవడం ఎలా అన్న అంశాన్ని విద్యార్థులకు వివరించారు.

**- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే**

ఆక్రమణ జరిగినట్లు తెలితే తగిన చర్యలు తీసుకుంటాము.

# 'సేవ్ సాయిల్' పోస్టర్ ఆవిష్కరణ

గన్నవరం, జూన్ 3 (శ్రీచక్ర): సాగుచేసే నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచే విధంగా జాతీయ విధానాలను రూపొందించటానికి వివిధ దేశాల నాయకుల మద్దతును కూడగట్టడానికి 'సేవ్ సాయిల్' ఉద్యమం చేపట్టినట్లు వాలంటీర్ ధర్మేధర్ తెలిపారు. ఉంగటూరు మండలం తెలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో సేవ్ సాయిల్ వాలంటీర్లు దేవేంద్ర, మోహన్, చండీశ్వరి అద్వర్యంలో అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 600 మంది విద్యార్థులు, వివిధ శాఖలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులయిన సద్గురు మట్టిని రక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం యుకె నుండి భారతదేశానికి 100 రోజుల ఒంటరి మోటార్‌సైకిల్ ప్రయాణంలో 30వేల కి.మీ.లు ప్రయాణించి, పౌరులు, నాయకులు నిపుణులను కలుస్తూ ఈ సందేశాన్ని అందరికీ చేరవేస్తున్నారు. ఇది 350 కోట్ల మందికి చేరితే అంటే ప్రపంచంలో ఓటు హక్కు ఉన్నవారిలో 60 శాతం మందికి ఈ సందేశం చేరితే మట్టిలో కనీసం 3–6 శాతం సేంద్రీయ పదార్థం ఉండే దిశగా జాతీయ విధానాలు రూపొందించడానికి అన్ని దేశాల నాయకుల మద్దతు కూడగట్టం సాధ్యమవుతుంది. మన నేల అంతరించిపోతుందని ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం, మనం ఇప్పుడు తగు చర్యలు తీసుకోకపోతే 2050 నాటికి భూమిపై 90 శాతం నేల క్షీణించవచ్చు. యు.ఎన్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అంచనా ప్రకారం మనకు 60 సంవత్సరాలకి సరిపడా మట్టి మాత్రమే మిగిలిఉంది. ప్రపంచంలోని వ్యవసాయ భూమిలో 52శాతం ఇప్పటికే క్షీణించిందని కూడా నివేదించింది. భూసార వినాశనాన్ని అరికట్టకపోతే 20 ఏళ్లలో ఆహారోత్పత్తి 40శాతం తగ్గుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా వేసింది. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ శ్రీహరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరించిన ఇంజినీరింగ్ విద్యార్థులు


USHA RAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
SAVE SOIL
ACTION NOW
మట్టిని రక్షించు


మట్టిని రక్షించు
savesoil.org
SAVE SOIL
ACTION NOW
Let Us Make It Happen
savesoil.org